# లోకసంచారి

★ తన వీత్‌నాం నీతివల్ల చీలిన విరోధి వర్గాన్ని ఏకంజేసింది అమెరికా!

★ అణుబాంబు ఉత్పత్తి సమస్య

★ మననాయకులపై దేశంలోని అమెరికన్ల, రష్యన్ల, చైనీయుల ప్రభావం

★ అరబ్బీ ప్రపంచంలోని నూత్నపరిణామంపట్ల మనమూ శ్రద్ధవహించాల

ద. వీత్‌నామ్‌లో స్థిరమైన ప్రభుత్వం లేకపోవడం అమెరికా పక్షపు బలహీనత- అనే అంశాన్ని ఈ శీర్షికలో అనేక పర్యాయాలు సూచించిన వైనం చదువరులెరుగుదురు. నేటికి అమెరికా ప్రభువులకి సంగతి స్పష్టంగా తెలియవచ్చింది. ఎందువల్లనంటే, మూలిగే నక్కమీది తాటికాయ పడింది. అస్థిరమైన ప్రభుత్వం చీలింది. రెండు భాగాలకు అమెరికా సాయపడవలసినస్థితి వచ్చింది. చీలిన పక్షంకూడా అమెరికా సాయాన్ని కోరింది; అమెరికా ఆశీర్వాదాన్ని వాంఛించినది.

దక్షిణ వీత్‌నామ్‌లో సంగ్రామం అమెరికా యుద్ధంగా రూపొందినది. ఏదో ఒక రకమైన సమాధానం కుదరనిదే అక్కడనుంచి బయటపడే మార్గం కన్పించడం లేదు.

అందుకనే కాబోలు, చైనాకు అమెరికా నుంచి సమాధానపు 'వంతెన' లను వేస్తే బాగుండునని అమెరికా రక్షణ మంత్రి మాక్‌నమారా బహిరంగంగా పల్కెను.

తక్షణమే దానికి చైనావారు సమాధానమిచ్చారు: 'పోవోయ్, పుల్లయ్యా! మేము రష్యన్లముకాదు. చైనావారము. నీసామ్రాజ్యవాదపు తంత్రాన్ని మరుగుపరచే ఈ కబుర్ల తాత్పర్యం మాకు తెలియదా? వీత్‌నాం విడిచివెళ్లు! ఇదే నీకు జవాబు!'

రష్యావారూ అమెరికా వీత్‌నాం నీతిని ఖండిస్తున్నారు. ఆ రంగంలోనుంచి అమెరికా సేనలు తరలిపోవలెనని వారు కోరుతున్నారు.

అమెరికా 'సామ్రాజ్యవాదం', చైనా మూర్ఖత్వం నిరసింపదగినవని రష్యన్ల వాదం. అమెరికా 'సామ్రాజ్యవాదం', రష్యా 'రివిజనిజమ్' చేతులు కల్పినవని చైనా వాదం. ఐనప్పటికీ, వీత్‌నామ్‌లో రష్యా-చైనాల కోర్కెలు ఏకమే: 'ఆరంగం నుంచి నిష్క్రమించు'.

తన వీత్‌నాం నీతివలన, చీలివున్న విరోధి వర్గాన్ని అమెరికా ఆ రంగంలో ఏకం జేసింది!

• • •

ఆ రంగంనుంచి ఈ రంగానికి వస్తాం. మన ప్రభుత్వం అవలంబించే అటంబాంబువిధానం ఎంత హాస్యాస్పదమో స్పష్టమైపోతున్నది-

నాసా-బెత్తెడు ఇస్రాయిల్ చేసే అణుశస్త్రాలకు భయపడి అరబ్‌రిపబ్లిక్ ఆ మార్గాన్నే అనుసరిస్తున్నది. మన ప్రధాని అన్నట్లు ప్రతిష్ఠకోసమే అణుబాంబులు చేస్తారనేది నిజమైతే, అమెరికన్లు-పశ్చిమ జర్మన్లు కలిసి ఇస్రాయిల్ సీమకు వాటి నిర్మాణంలో ఎందుకు సహాయపడుతున్నారు? అందుకు భయపడి నాజర్ ఆందోళనచెందే కారణమేమిటి?

బి. బి. సి.-టి. వి. సంస్థద్వారా నాజర్ తెలియజేసిన అంశాలవల్ల ఆ కారణం వ్యక్తమవుతుంది. నాజర్ పలుకుల సారం: అరబ్‌రిపబ్లిక్ శాంతియుతమైన అణుపరిశోధన సాగిస్తూవుంటే, ఇస్రాయిల్ ప్రయోగం చేస్తున్నది. కాబట్టి బాంబుల తయారీకి తన సీమకూడా సిద్ధంకాకతప్పదు.

చైనా బాంబులే చేసింది; వాటినివిసిరే సాధనాలను కూడా త్వరలో చేస్తుందని తెలిసింది. ఐనా మనకు దేశభక్తులహితవు పాడిగాదని మన 'అమెరికన్లు' మన 'రష్యన్లు' బోధిస్తున్నారు. పాశ్చాత్యులతో కలిసిపోయి మన రక్షణ సన్నాహాన్ని పూర్తి చేసుకోవలసిందని మొదటి రకం వారంటారు. ఆటం, హైడ్రోజన్ బాంబులు రక్షణాయుధాలు కావుగనక చేయవద్దని రెండవరకం వారంటారు. కాగా, మన భూభాగాన్ని మింగిన చైనాతో మనమే సంప్రదింపులారంభించవలెనట - ఇందులో మన 'రష్యన్లు', మన 'చైనీయులు' ఏకమైపోతున్నారు.

ఇస్రాయిల్ - అరబ్‌రిపబ్లిక్. చైనా-భారత్. పోల్చిచూడండి. మన కర్తవ్యం ప్రపంచ జ్ఞానంవున్న వారికందరికీ స్పష్టం.

ప్రతిష్ఠవాదం కృష్ణమీనన్ సృష్టి. ఆయన 'హయాం' పోయినా, ఆ వాసన పోలేదు-మన ప్రభుత్వంలో.

కాని కృష్ణమీనన్ పట్ల ఆదరంగల పత్రిక 'లింక్' (15 మే 1966) సంపాదకీయంలోని ఈ అంశాలను గమనించండి: "బాంబును మనం కోరలేదు. చైనాకంటె ముందే మనం బాంబును చేసివుందుము-తలచుకుంటే. బాంబులు మనమీదపడడం మనకిష్టంలేదు. బెదిరింపులు మనకు వద్దు.

—కొరవ 11 వ పేజీలో



## *** శ్రద్ధాంజలి ***

### శ్రీ ఏ. రాజగోపాలరావు ఎం. ఏ.

అనాడు!
శోకమున వికసించు గులాబీరెల్ల
శోకపరితప్తమై తలలువాల్చి వాపోయిననాడు
జగజ్జన హృదయకమలములు
ప్రభాకర కాంతికిరణములుగానక నిరాశతో ముకుళించిననాడు
భారతోర్వి 'జవహరు'ను హరించి
విశ్వవిభుడు స్వకీయ మకుటాగ్రమున పొదిగికొనిననాడు
శాంతిదేవత తన దనుకట్టుపై ప్రవహించు
కజ్జలసమ్మిళిత కవోష్ణాశ్రుధారలతో విలపించిననాడు
త్రిమూర్తి భవనమున ప్రజ్వరిల్లు జ్యోతి కొడిగట్టి కొండనెక్కిననాడు
అనాడు!!
మన జవహర్‌లాల్ నెహ్రూ తనదేహయాత్ర చాలించినవాడు
ఈనాడు!
భారతీయుల సుస్నిగ్ధహృదయఫలకములపై నతడు
శాశ్వత సుమనోజ్ఞముద్ర నిల్పియున్నట్టినాడు
భస్మీకృత పాంచభౌతిక దేహాణుకానములతో నతడు
మాతృదేశమృత్తిక నారాధించుచున్నట్టి నాడు
శాంతి స్వేచ్ఛా సమతాసౌభ్రాతృత్వ నవనమంత్రములతో నతడు
నరజాతిని పీడించుబాధ్యాలను నిశ్శబ్ద మారణహోమమున వ్రేల్చుచున్నట్టినాడు
నాటకాంతమగునంత రంగస్థలముపీడినట్లతడు
విశాలాదృశ్యమానవిశ్వావనికను దీల్చుకొని అమరుడై భాసిల్లుచున్నట్టినాడు
ఈనాడు!!
శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ ప్రగాఢవిశ్వాసశరత్కాలజ్యోత్స్నాస్ఫురితమై
మనస్మృతి-వివిధ భావావేశ తన్మయోస్మిలితమై శ్రద్ధాంజలిని ఘటించునాడు.

# వారం.. వారం...

## దేశభ్రమ్మరి

# కాంగ్రెస్‌నే ప్రజలు సహిస్తారు ఎందువల్ల?

అఖిలభారత కాంగ్రెస్ కమిటీ ఈ పాటికి బొంబాయిలో సమావేశంముగించి, పెద్ద పెద్ద తీర్మానాలు చేసివుంటుంది. లాంఛన ప్రాయంగా పత్రికలు వాటితో నిండిపోయి వుంటుంది. అందువలన అసంస్థగాని, ప్రభుత్వంగాని, దేశంగాని ఒక్కడుగు ముందుకుపోదు.


కాంగ్రెస్ సంస్థకు పట్టిన జాడ్యాన్ని గమనించి స్వర్గీయ నెహ్రూ కామరాజ వైద్యం చేయింతామని చూచాడు. కడకది ఒక నాటకంగా తయారైనది. ఇంతలో ఆ మహానుభావుడు కన్నుమూసినాడు. ఇప్పటికీ ఆ జాడ్యం అట్లేవున్నది:

"సంస్థలో క్రమశిక్షణ శూన్యమైపోతున్నదని నాయకులు ఆందోళనచెందుతున్నారు. కాంగ్రెస్ ఆదర్శాలపట్ల యెట్టి సానుభూతి లేనివారుగూడా సంస్థలోకి ప్రవేశించినారని తెలిసి వారి ఆవేదన అధికమైనది. ఈ సంస్థలోపల క్రమశిక్షణలేకపోవడం, నాయకత్వంకోసం పెనుగులాట, వెలుపల దేశంలో శాసనమంటే లక్ష్యంలేని ధోరణి, అరాజకం ప్రబలిపోయింది. ఈ స్థితి శోచనీయం..."- శ్రీ కె. రంగస్వామి బొంబాయి మే 20 న 'హిందూ' పత్రికకు పంపిన వృత్తాంతంలోని ఒక ముఖ్యాంశం.

దీనికి మందువేస్తే స్వతంత్రపార్టీలోకి కాంగ్రెస్‌వారనేకులు పోతారని భయమా?

ఈమందువేయకుండానే, రాజాజీ తన పార్టీ నెగ్గితే ఇందిరగాంధిని ప్రధానిగా స్వీకరించడానికి అభ్యంతరంలేదని చెప్పడంలో అంతరార్థం? తనపార్టీ ఒత్తిడివలన కాంగ్రెస్‌పార్టీ యింతవరకు త్రోవకు వచ్చిందంటే, ప్రజలకీ సంగతి స్పష్టమై తనపార్టీని గెల్పిస్తే తన పార్టీ ఒత్తిడికి

—కొరవ 11 వ పేజీలో




ఇండియన్ స్టాండర్డ్స్ ఇన్‌స్టిట్యూట్ పరిగణనను పొందిన ఏకైక ప్రథమ నెల్లూరుసంస్థ

ప్లాంట్ ప్రొటెక్షన్ ప్రొడక్ట్సు ప్రైవేట్ లిమిటెడ్,

నెల్లూరు-2 – (ఆంధ్రప్రదేశ్)

వ్యాపార, తదితర వివరములకు

ఆంధ్ర బోన్‌మీల్ కంపెనీ—నెల్లూరు-2.

మనము, మన నగరాలు

# విశాఖపట్నం విశ్వరూపం

విశాఖపట్నం నగరాన్నిగూర్చి ఎందరో మహాకవులు యెన్నో మహా గేయాలు వ్రాశారు. శ్రీరంగం నారాయణ బాబు, శ్రీశ్రీ, ఆరుద్ర—యిట్లా యెందరో వ్రాశారు; నిజానికి విశాఖపట్నం జీవితంలో అంతటి 'మజా' లేకపోలేదు విశాఖపట్నం



రచయిత

శ్రీ టి. చిట్టిబాబు

కవిగా నీవుపొందిన అనుభూతుల్ని కావ్యంగా ఎందుకు రాయకూడదు'' అనివొకహైదరాబాద్‌కవివిశాఖపట్నం కవిని అడిగాడట—
ఆయనదట అకవిచెప్పిన గేయంయిది:
''నిజంగా
విశాలమైన విశాఖపట్నం
సుందరమైన కావ్యవస్తువు......
చెప్పాలంటే దగ్గ అలంకారాలు
చాలవున్నాయి యిక్కడ—
వినేవుంటావునీవు
విదిలోని స్కాండల్ పాయింటు
గురించి:
ఈమధ్యే కట్టారిక్కడ
అందమైన వొక పబ్లిక్‌పార్కు
అమ్మాయిలా, అబ్బాయిలా
అతిథులా, పతికులా
దంపతులా, స్నేహితులా
అడుక్కునేవాళ్లూ, అమ్ముకునేవాళ్లూ
కాపురాలు పెట్టడానికి
రావలసినయిల్లుదొరక్క
పుట్టింట్లో భార్యాపిల్లల్నివదలి పెట్టి,
పూటకూటి యిళ్లల్లో
భోజనాలు సహించక
పక్కయిళ్ళ కిటికీలలోని
వళ్లరసాలుమింగుతూ చూచేవాళ్లు
విశాఖపట్నంఅంటేకాస్త
వినుగ్గోవడం సహజం!
కూడునమస్యకంటేయిక్కడ

# ఆంధ్రప్రదేశ్ కేకాదు, మొత్తం దేశానికే ఒక 'మాంచెస్టర్'

ఓడ చాలా యితీవలే వచ్చిన గేయంలోని నాలుగుచరణాలు వినండి మీకేతెలుస్తుంది. కె. బాపురెడ్డి అని విశాఖలో ఆర్. డి. ఓ. గా పనిచేసిన వొక కవిగారువ్రాసిన గేయంలోని చరణాలివి:
''విశాఖపట్నం
విశేషాలగురించి
అక్కడిప్రజల
జీవితాలగురించి
అంతా చేరుకునేచోటు
ఆనందాలు పంచుకోడానికి
అనువైనచోటు...
అందమైన పరిసరాలు
అవసరమైన సరదాలు
అన్నివున్నాయిగాని
వచ్చినోట్లు జేబులోవుంటేనేగాని
వచ్చిమంచినీళ్ళుకూడా పుట్టవు
యిక్కడ
గూడునమస్యే చొక్కది!...
చెప్పడం మరిచాను
బీదలవాళ్లసంగతి—
గాలి, వెలుతురు దర్శనమీయని
గుడిసెల్లో, గదులమొదల్లో
వుంటారువీళ్ళు
సముద్రంపక్కనుంటేనేగాని
బ్రతకలేనివాళ్లు.......''


నిజంగా ఆయనచెప్పినట్టు యిక్కడ గూడునమస్యే యెక్కువ. దాదాపు 2 లక్షలమంది జనాభాకలిగిన క్రిక్కిరిసిన నగరం. అన్నిరకాలవారూ వున్ననగరం—అటుఇంగ్లీషువాళ్ళు, అమెరికావాళ్ళు, చైనీయులు — ఆంధ్రులతర్వాత బెంగాలీలు, ఒరియావాళ్ళు, పంజాబీలు—యిట్లా చాలా చాలారకాల మొఖాలు కనపడుతూ వుంటాయి.

ఇంకో పంచవర్ష ప్రణాళిక గడిచే టప్పటికల్లా విశాఖపట్నం విశ్వరూపమే యెత్తవచ్చు. ఐదో వుక్కుఫ్యాక్టరీ వస్తుందో రాదోగాని; వస్తుందనే అనుకొంటాం—అదివస్తే యిక చెప్పాల్నా? రు. 300 కోట్ల వుక్కుఫ్యాక్టరీ అది! హిందూస్థాన్ పాలిమార్స్ అనే బ్రహ్మాండమైన రసాయనికపు ఎరువుల ఫ్యాక్టరీ విశాఖ — సింహాచలం రోడ్డులో ఏర్పడబోతూవున్నది. జింక్‌శుద్ధి కర్మాగారం దాదాపు 10 కోట్ల రూపాయలతో యిక్కడే స్థాపించబోతున్నారు. 5 కోట్ల రూపాయలతో ఒక ఫాబ్రికేషన్ షాపు; మరో మెరైన్ డీజల్ యింజన్ ఫ్యాక్టరీ—యిట్లా కొన్నివందలకోట్ల రూపాయాల యీ విశాఖ మట్టిమీద ఖర్చుపెట్టబోతున్నారు. అందుకనే వొక్క ఆంధ్రకే కాదు, ఇండియా మొత్తానికి వొక 'మాంచెస్టర్' కాబోతున్నది. విశాఖపట్నం అంటే తమాషా అనుకోకండి.


విశాఖపట్నం అనగానే సహజంగా విశాల ఓడరేవు గుర్తొస్తుంది. ఈ రేవుకు 'డాల్ఫిన్స్‌నోస్' అనే కొండ సహజరక్షణ నిస్తుంది. ఈ కొండపైనే 570 అడుగుల మెత్తు లైట్‌హవుస్‌వుంది—ఆసియాలో కెల్లా పెద్దది. భిలాయ్ వుక్కుఫ్యాక్టరీకి యీ రేవు నుంచే దిగుమతులు సాగుతున్నాయి. నేరుగా యీరేవునుండే జపాన్‌కు కిరుబురు గనులనుండి ఇనుప ఖనిజాన్ని ఎగుమతి చేయడానికిగాను డి. బి. కె. రైలుమార్గం నిర్మాణమవుతుంది. ఇంతగాఎగుమతిదిగుమతి కార్యకలాపాలకు పోర్టు యింకా యెంతో అభివృద్ధి కావల్సివుంది. ఇక కాల్టెక్స్ అయిల్‌రిఫైనరీకి అవసరమైన ముడిసరుకుకూడ యీరేవునుండే దిగుమతి కావాలి. ఇక సరే షిప్‌యార్డ్ (నౌకా నిర్మాణకేంద్రం) వుండనేవుంది. దాదాపు 5, 6 వేలమంది పనిచేస్తున్నారు ఒక ప్రీ-ఫాబ్రికేషన్‌షాపుకూడా నిర్మించివున్నారు. కాల్టెక్స్ ఆయిల్ రిఫైనరీ—యిదొక బ్రహ్మాండమైన కర్మాగారం. గంటకు 2 లక్షల 50 వేల గ్యాలన్ల పెట్రోలు శుద్ధిచేయబడుతున్నది. లక్షలాది టన్నుల ఆయిల్ రోజూ రైళ్లద్వారాను, ఓడలద్వారాను, ట్రక్కుల ద్వారాను దేశంలోని పల్లెప్రాంతాలకు సరఫరా చేయబడుతున్నది. కాల్టెక్స్‌లో పని చేసే అమెరికన్ అధికారులకు, వున్నత స్థాయి వుద్యోగులకు నివాసవసతికిగాను కట్టించిన క్వార్టర్స్ అంతా పిక్‌కండిషన్డ్ భవంతులే. ఆంధ్రలోని రెండో పెద్ద ఇండస్ట్రియల్ ఎస్టేట్‌కూడా విశాఖలోనేవుంది. దాదాపు రు. 30 లక్షలతో నిర్మించారు.

ఇక విశాఖపట్నం అటు నెదరన్ రైల్వేకు, సౌత్ ఈస్టర్న్ రైల్వేకు కూడలి స్థలం. కొత్తగా రాబోతున్న డి. బి. కె. (దండకారణ్య-బొలాంగీర్-కిరుబురు) రైల్వే మార్గంకూడా ఈ కూడలిలో చేరబోతున్నది. పెరుగుతున్న యీ రవాణావృద్ధికి కూడా వాల్తేరు రైల్వేయార్డుకూడా పెంచబడుతున్నది, ఒకేసారి 80 ఇంజన్లు నిల్వ

—కొరవ 10 వ పేజీలో



విశాఖపట్నం కొండమీదనుంచి చూస్తే కనపడే నగర విశ్వరూపమిది



ఆంధ్ర విశ్వవిద్యాలయం విద్యార్థుల వసతిగృహాలు



ఆంధ్రవిశ్వవిద్యాలయంలోని జయపూర్ విక్రమదేవవర్మ సైన్సు కళాశాల ముఖద్వారం


**In the Court of the DistrictMunsif of Adoni**

E. P. No. 14 of 1966. O. S. No. 161 of 1965.

BETWEEE:-

Nadagowdu Eranna ... ... —Decree Holder.

AND

Boya Mekala Thimmappa and 4 others —J. D. Rs.

COURT NOTICE:-

Please take notice that the schedule lands of the Judgment debtors will be sold in court auction on 24—6—1966 at 11 A. M. Intending purchasers may come and bid in court auction. Necessary particulars can be obtained from the Decree Holder's advocate or from court records'

SCHEDULE

Lands situated within the village polam of Pedda Hothur within the Sub Registation District of Aspari and Registration District of Kurnool with the following particulars:—

| Survey No. | Extent | A—C | Taram |
|---|---|---|---|
| 1. 443 out of | 8—77 out of | 13—77 | 5—80 |
| 2. 444 D | 1—46 | | 1—25 |
| 3. 444 E | 3—49 | | 3—06 |
| 4. 444 F | 3—41 | | 3—00 |

S. No. 443 is bounded as follows:—

East: Land of Napa Hanumanthappa out of the same S. No. measuring 5—00 acres.
West: Land of Lankappa.
North: Land bearing S. No. 444-D etc.,
South: Land Nanne Sab.

NOTE:- Upset price is fixed at Rs 4200/- subject to mortgage of Rs. 2000/- dated 2—6—1965.

—B. RAMANJANEYULU,
Advocate for D. Hr.

